రీసర్వేలో అభ్యంతరాలుంటే చెప్పండి

- రైతులకు ఆర్డీఓ రాణి సుస్మిత విజ్ఞప్తి
- భూముల రీసర్వేపై గ్రామసభ



కురుకూరులో భూముల రీ సర్వే గ్రామ సభలో మాట్లాడుతున్న ఆర్డీఓ రాణి సుస్మిత

దేవరపల్లి: రెండోసారి భూముల రీసర్వే పూర్తవడంతో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 20 తేదీలోగా అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని కొవ్వూరు రెవెన్యూ డివిజినల్ అధికారి రాణి సుస్మిత రైతులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ సచివాలయం వద్ద బుధవారం సాయంత్రం భూముల రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. సభలో ఆర్డీఓ రాణి సుసిత్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో మొట్ట మొదటి సారిగా కురుకూరులో రెండో విడత భూముల రీ సర్వే చేపట్టిందన్నారు. మొదటి జరిగిన రీ సర్వేలో ఎక్కువ తప్పులు జరగడంతో రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల నుంచి సమస్యలు తెలుసుకున్నట్టు ఆమె తెలిపారు. రైతులు తమ ఆవేదన, ఆందోళనను కలెక్టర్‌కు వివరించగా సీసీఎల్‌కు నివేదిక పంపించి రెండో సారి సర్వే చేపట్టినట్టు ఆమె తెలిపారు. గ్రామంలో 880 సర్వే నంబర్ల ఖాతాలు, 2535.15 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్టు ఆమె తెలిపారు. ప్రతి రైతును కలిసి వారి వద్ద గల పట్టాదార్ పాస్ పుస్తకం, ఎఫ్ఎంబీ ప్రకారం భూములను రీ సర్వే చేసి గ్రామ, భూముల సరిహద్దులను ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. అయినప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు ఉండవచ్చునని, అటువంటి రైతులు తమ అభ్యంతరాలను తహసీల్దార్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్‌కు ఈ రోజు నుంచి 11 రోజుల లోగా లిఖిత పూర్వకంగా, మీ వద్ద ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీని జత చేసి అందజేయాలన్నారు. పాదర్శకంగా రీ సర్వే జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అభ్యంతరాలను తహసీల్దార్ రికార్డు చేసి నివేదికను ఆర్డీఓకు అందజేస్తారని, దీనిని ఆర్ఓఆర్ కోర్టులో పరిశీలించి పరిష్కరిస్తారని ఆమె తెలిపారు. 110 ఏళ్ల క్రింతం చేసిన సర్వేలో కొన్ని తప్పులు ఉండడం సహజమని, ఇప్పుడు శాటిలైట్ సర్వే చేసి కచ్చితమైన కొలతలతో సరిహద్దులను ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె చెప్పారు. అప్పట్లో లింకుల ద్వారా భూముల సర్వే జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎకరాకు 5 సెంట్లు వరకు తేడా రావచ్చునని ఆమె చెప్పారు. సివిల్ కేసులు పరిష్కరిస్తామన్నారు. గ్రామ సభ, పంచాయతీ తీర్మానం చేసి పంపిస్తే డాక్యుమెట్లను కంప్యూటరీకరణ చేస్తామని ఆమె తెలిపారు. రీ సర్వే జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. సర్వే ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరు నెలల్లో రీ సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వే చేసినట్టు ఆయన తెలిపారు. 99.99 శాతం సమస్యలను పరిష్కరించినట్టు ఆయన చెప్పారు. తహసీల్దార్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ సబ్ డివిజన్ పనులు తప్ప రీ సర్వే పనులు పూర్తయినట్టు ఆయన తెలిపారు. ఈ సభలో రీ సర్వే డిటీ ఆనంద్ కుమార్, మండల సర్వేయర్ డిల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పి.సంధ్యారాణి, గ్రామ సర్వేయర్ ఎ.శివ భాస్కరస్వామి, రైతులు, సర్వే సిబ్బంది, వీర్వోలు, పాల్గొన్నారు.

క్లుప్తంగా

పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజ్‌మనోహర్

గోపాలపురం: గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి భాగస్వాములు కావాలని ఎంపీడీవో గెల్లా రాజ్‌మనోహర్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీల పురోగతిపై ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజ్‌మనోహర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం, సీజనల్ వాధ్యులపై ఆయా శాఖల ఉద్యోగులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీ అభివృద్ధిలో నిర్వహించే కార్యక్రమాలు ముందస్తు ప్రణాళికలు నిర్వహించాలన్నారు. సమష్టి కృషితోనే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

తాళ్లపూడి: గ్రామ పంచాయతీల అభివృద్ధికి కార్యదర్శులు పని చేయాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై పంచాయతీ ప్రగతి వేదిక పేరుతో పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల రెడ్డి పలు విషయాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా తాడిపూడి కార్యదర్శి భీమేశ్వరరావు ట్రైనీగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కేఎస్ వీరన్న పంచాయతీల కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

చాగల్లు: స్థానిక రాజరాజేశ్వరి విద్యాలయంలో నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సుమారు 190 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 9 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. 14 మందికి మెరుగైన వైద్యం కోసం అసుపత్రిలో చూపించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు వల్లిపల్లి వెంకట రామారావు, పిచికల సత్యనారాయణ, కోడినాగేశ్వరరావు, ఆళ్ల సత్తిబాబు, కంటిపూడి అచ్యుత రామ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక లారీల స్వాధీనం


స్వాధీనం చేసుకున్న ఇసుక లారీలు

తాళ్లపూడి: మండలంలోని తాళ్లపూడి, ప్రక్కిలంక ఇసుక ర్యాంపుల నుంచి ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను టాస్క్ ఫోర్స్ ఏఎస్సై బుధవారం పట్టుకున్నారు. బిల్లులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న లారీలను స్వాధీనం చేసుకుని, తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్టు ఏఎస్సై జి గంగాధరరావు తెలిపారు.

ముగిసిన గుబ్బాలమ్మ శాకంబరి ఉత్సవాలు

నిడదవోలు రూరల్: గోపవరంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న గుబ్బాలమ్మ అమ్మవారి శాకంబరి ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. అమ్మవారిని పూలు, పండ్లు, వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయ హుండీని ఈనెల 14న లెక్కించనున్నట్టు ఆలయ మేనేజర్ ఎన్.సూర్యప్రకాశరావు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్ తనిఖీ

గోపాలపురం: హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సకాలంలో అందించాలని తహసీల్దార్ కె.అజయ్‌బాబు అన్నారు. స్థానిక ఎస్సీ బాలుర హాస్టల్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం, కోడి గుడ్లు, కూరగాయలు, రికార్డులు ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. సకాలంలో పౌష్టికాహారం అందించడం లేదని విద్యార్థులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. హాస్టల్‌లో మెనూ ప్రకారం అందించాల్సిన పట్టిక ఎందుకు ఏర్పాటు చేయలేదని వార్డెన్‌ను ప్రశ్నించారు. ఈయన వెంట ఆర్ఐ ఆర్ నాగ సునీత,ఏఎస్ఓ వెంకటేశ్వరరావు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్‌కు రేపు అంతరాయం

నిడదవోలు రూరల్: మండలంలోని పురుషోత్తపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అట్లపాడు, సమిశ్రగూడెం, గోపవరం, విజ్జేశ్వరం, పురుషోత్తపల్లి, పందలపర్రు, డి.ముప్పవరం, కలవచర్ల, జీడిగుంట, కోరుపల్లి, మునిపల్లి, పెండ్యాల గ్రామాల్లో విద్యుత్ లైన్లు మరమ్మతులు జరుగుతున్నాయి. దీని కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.నారాయణ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు వైఎస్సార్ సీపీ విస్తృతస్థాయి సమావేశం


వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాసనాయుడు

నిడదవోలు: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిడదవోలు నియోజకవర్గంలో గురువారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జి.శ్రీనివాసనాయుడు తెలిపారు. మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిశీలకులు తిప్పల గురుమూర్తిరెడ్డి, రాజమహేంద్రవరం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. పట్టణంలోని రోటరీక్లబ్ ఆడిటోరియంలో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలి


డీలర్ల సమావేశం మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాస్

తాళ్లపూడి: రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని, ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఫెర్టిలైజర్ షాపుల యజమానులకు ఏడీ సీఎచ్ శ్రీనివాస్ సూచించారు. స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లతో కొవ్వూరు వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరఫరా చేసే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు నాణ్యమైనవి మాత్రమే విక్రయించాలన్నారు. ఎరువులు ఈ పాస్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేయాలని, రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. ఎమ్మార్పీకి మించి అమ్మకాలు చేపట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మలకపల్లిలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగి వివిధ కారణాల వలన ఇంకా పోర్టల్‌లో నమోదు కాని రైతులు ఈ నెల 13వ తేదీ లోపు రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రీవెన్స్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట బీమా పథకంలో ప్రతి రైతు వరికి ఎకరాకు రూ. 570, మినుములు ఎకరాకు రూ.300, అరటి ఎకరాకు రూ.3036 చొప్పున ప్రీమియం చెల్లించితే, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట దిగుబడి తగ్గినప్పుడు రైతులకు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. మండల వ్యవసాయాధికారి జి.రుచిత, మోహన్, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలోని శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీపీ కేవీకే దుర్గారావు

దేవరపల్లి: గ్రామాల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని దేవరపల్లి మండల పరిషత్ అధ్యక్షుడు కేవీకే దుర్గారావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పంచాయతీ పురోభివృద్ధి సూచక వెర్షన్ 2.0 ఎఫ్‌వై 2023-24 శిక్షణా కార్యక్రమంలో కేవీకే దుర్గారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికారులకు అవార్డులు ముఖ్యం కాదని, గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో విజయవంతం కావాలన్నారు. ప్రజలు చేరువై సేవలు అందించే విధంగా ఆలోచన చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరంతరం గ్రామంలో పర్యటించి ప్రజల అవసరాలను తెలుసుకుని పరిష్కరించాలని ఆయన సూచించారు. ఎంపీడీఓ రాజారావు మాట్లాడుతూ 2023-24 పురోభివృద్ధి సూచక లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. 2025-26 ప్రణాలను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. పీఏఐ పోర్టర్ 2.0 వెర్షన్ లక్ష్యాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నాయగూడెం పంచాయతీ కార్యదర్శి రాణి, యర్నగూడెం డిజిటల్ అసిస్టెంట్ కె.శేఖర్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చాగల్లు: మోటారుసైకిల్ ఢీకొని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న చాగల్లు గ్రామానికి చెందిన శ్రీరంగం కృష్ణారావు(59) బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. చాగల్లు పోలీస్‌స్టేషన్ ఏఎస్సై శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీరంగం కృష్ణారావు ఇందిరమ్మకాలనీ నుంచి చాగల్లు మంగళవారం రాత్రి సైకిల్‌పై వస్తుండగా పంగిడి నుంచి చాగల్లు గ్రామం వైపు వస్తున్న మోటారుసైకిల్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కృష్ణారావును రాజమండ్రిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతిచెందాడు. చాగల్లు పీఎస్ ఏఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

నిడదవోలు రూరల్: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సమిశ్రగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.శివాజీ తెలిపారు. మండలంలోని రావిమెట్లలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పులు కనిపిస్తే వెంటనే స్థానిక పీహెచ్‌సీల్లో రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా దోమతెరలు వాడడం వల్ల దోమ కాటు నుంచి రక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈర్యాలీలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల ఉపాధ్యక్షుల నియామకం

నిడదవోలు: వైఎస్సార్‌సీపీ నిడదవోలు పట్టణం, నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, జనరల్ సెక్రటరీలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ల నియామకాన్ని పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం విడుదల చేసింది. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ అనుబంధ విభాగాలను కార్యవర్గాన్ని నియమించారు.

వైఎస్సార్ సీపీ నిడదవోలు మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా పాల మణికిరణ్, వంగా నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీలుగా ఆలమూరు వెంకట రాజశేఖర్, కొయ్యే సుభాష్ చంద్రబోస్, తోలేటి కోట సత్యనారాయణ, ఆచంట సూర్యనారాయణ, పడాల రాజేష్ ఎంపికయ్యారు. పార్టీ పట్టణ కార్యదర్శులుగా బిర్రె రామకృష్ణ, గంటా సురేష్‌కుమార్, దిరిసిన రామచంద్రరావు, పొలిరెడ్డి విజయ్‌కుమార్ ఎంపికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కలగా వెంకటరమణ, కొత్తూరు శ్రీనివాస్, ఎస్‌కే జాకీర్ హుస్సేన్, రంగా సత్యకృష్ణ, అప్సర్‌జానీబేగ్, మొదలవలస వీవీ సత్యనారాయణ, పగడాల రవికిరణ్, ఆరేపల్లి తేజ, నిద్దాని అప్పారావులు, ఎస్‌కే ఇమ్రాన్, బీవీ పద్మావతి, ఆకుల శ్రీను, బొల్లం వెంకట ప్రసాద్, పాలమాటి శేఖర్, మద్దిపూడి రాజేష్, మారే సుకుమార్, ఎండీ ఉమర్, అరిగెల నాగేంద్ర, యలగడ రాజ్‌పాల్, బెర్రి పార్వతి, తమరాపు వెంకటరమణ, పడాల శిరిష, కైకవరపు పెద సుబ్బారావు, మల్లి సుబ్బారావు, అహ్మదున్నీషాబేగం, పాతగొలుసుల సుదర్శన్‌ప్రసాద్, కొమ్మాజు బ్రహ్మజీ, చవ్వాకుల నాగు, మద్దె వెంకటరమణ, జగన్నాథం యోసు, కొండేటి నాగేశ్వరరావు, దారపురెడ్డి అజయ్, చేపల శ్రీనివాస్, చాగంటి సూర్యనారాయణ ఎంపికయ్యారు.

నిడదవోలు మండలం : వైఎఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షులుగా మట్టా వెంకటేశ్వరరావు, రాపాక వెంకటరావు ఎంపికయ్యారు. జనరల్ సెక్రటరీగా కాయల మునియ్య, దెయ్యాల రమేష్, కోటిపల్లి పండు, గరికపాటి శ్రీనులను ఎంపిక చేశారు. కార్యదర్శులుగా గంగరాజు, రేలంగి మారుతి, సెనగ వీర్రాజు, కాల్దారి శ్రీను, తాతిపూడి నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గాలింకి శ్రీను, రావి శ్రీను, జొన్నకూటి బాబురావు, మన్యం వీర్రాజు, మారిశెట్టి ప్రసాద్, వీరమనేని వెంకట సుబ్బయ్య, బేతల శ్రీను, కోలా సూరిబాబు, వర. ఉమామహేశ్వరరావు, వర మణమ్మ, తిరుమల రాముడు, పెనుగుర్తి రాము, సాగిరాజు కృష్ణంరాజు, పుల్లూరి రామ్మూర్తి, బద్దెల రామకృష్ణ, చొళ్ల వెంకటరావు, ఉడతల శ్రీను, పడాల శ్రీను, గంట్రోతు బూరయ్య, ముప్పిడి సత్యనారాయణ, కాగిత లక్ష్మయ్య, కరిబండి హరిప్రసాద్ ఎంపికయ్యారు.

ఉండ్రాజవరం మండలం : వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులుగా నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, చిటికెన సూర్యనారాయణ ఎంపికయ్యారు. జనరల్ సెక్రటరీలుగా పాలాటి శరత్‌బాబు, మరపట్ల నాగరాజు, రఘుమంద శ్రీను, కార్యదర్శులుగా దుడ్డుపూడి కాశీ విశ్వనాథం, ఇందుకూరి మురళీకృష్ణంరాజు, దోనేపూడి సుధాకర్, కట్ట గోపాలకృష్ణ, అబ్బిన వీర రామకృష్ణ, కానూరి వీరస్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా దాపర్తి రామసందీప్, ధనిశెట్టి. ఉమామహేశ్వరరావు, బసవ రమణారావు, బూరుగపల్లి శ్రీనివాస్, మేకా నాగేశ్వరరావు, బయ్యే సత్తిపండు, చదలవాడ ఆరేష్, దొడ్డ సూర్యనారాయణ, మారిశెట్టి నాగేశ్వరరావు, గొల్లపల్లి ఉదయ్‌భాస్కరరావు, సిమ్మ శివకృష్ణ, బిందెల విశ్వేశ్వరరావు, ఎల్లమెల్లి నారాయణ, గెడ్డం రామకృష్ణ, కక్కిరాల రాఘవేంద్ర కుమార్ ఎంపికయ్యారు.

పెరవలి మండలం : వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షులుగా సత్తి సూర్య వేమన భాస్కర రెడ్డి, కొమ్మిశెట్టి రాము, జనరల్ సెక్రటరీలుగా పంపన శ్రీనివాస్, చిన్నం సత్తిపండు, కొవ్వూరి సర్వోత్తమ రెడ్డి ఎంపికయ్యారు. వైఎస్సార్‌సీపీ కార్యదర్శులుగా ఈడ్పుగంటి రామకృష్ణ, ముత్యాల నాగభూషణం, వసంతాడ బుచ్చిబాబు, నామన ఆంజనేయులు, ముత్యాల సత్యనారాయణ, వాసంశెట్టి గోవిందలు ఎంపికయ్యారు. వైఎస్సార్‌సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కారంపూడి వెంకట బాలబాలాజీ, మెరిపో జోసెఫ్, వీరమళ్ల పెద వెంకటరావు, కంతేటి నాగయ్య, జంపన సత్యనారాయణ(సాయిరాజు), దాసం వెంకటేష్, ఆకుల సుబ్రహ్మణ్యం, కుక్కల సాయిబాబు, కోడి సత్యనారాయణ, గొల్ల అర్జునుడు, కొత్తూరు వీర్రాజు, వెంద్ర యోనేశ్వరరావు, కాకరపర్తి పెదరాంపండు ఎంపికయ్యారు.

పశ్చిమడెల్టాకు సాగునీటి విడుదల

నిడదవోలు: రైతుల వ్యవసాయ అవసరాల నిమిత్తం జలవనరుల శాఖ ధవళేశ్వరం హెడ్ వర్క్స్ అధికారులు పశ్చిమ డెల్టా ప్రధాన కాలువకు నీటి విడుదలను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరిస్తున్నారు. గత నాలుగు రోజులుగా వర్షాలు లేకపోవడంతో విజ్జేశ్వరం హెడ్‌స్లూయిజ్ నుంచి గురువారం అత్యధికంగా 6,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అదే విధంగా తూర్పుడెల్టాకు 4,600 క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 2400 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుతం గోదావరి నీటి మట్టం 13.69 మీటర్లు నమోదైంది. నరసాపురం కాలువకు 2020 క్యూసెక్కులు, తణుకు కాలువకు 775 క్యూసెక్కులు, ఏలూరు కాలువకు 1180 క్యూసెక్కులు, ఉండి కాలువకు 1256 క్యూసెక్కులు, అత్తిలి కాలువకు 450 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.

అధికారుల సమన్వయంతోనే గ్రామాల ప్రగతి


డీపీఆర్సీ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ కేయూఆర్ఎల్ పద్మజ

పెరవలి: అధికారుల సమన్వయంతోనే గ్రామాల ప్రగతి ఉంటుందని, అందుకు ప్రణాళిక ఎంతో అవసరమని ఎంపీడీఓ కేయూఆర్ఎల్ పద్మజ తెలిపారు. పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల ప్రగతికి 2025-26 సంవత్సరానికి ప్రణాళిక కోసం బుధవారం వివిధ శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాలు ప్రగతి సాధించాలంటే ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు సంపద కోసం కొత్త మార్గాలు అన్వేషించాలని అందుక ప్రణాళిక అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామంలో అత్యవరస పనులకు ఎంత నిధులు కేటాయించాలి, కొత్త నిధుల సమకూర్చనకు ఎటువంటి ప్రణాళిక రూపొందించాలని అనే విషయాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. శిక్షణలో 10 సూత్రాలు ప్రామాణికంగా తీసుకుని ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బి.రామకృష్ణ, ఈఓపీఆర్డీ సీహెచ్ వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పింఛన్లు తొలగించిన ఘనత కూటమిది

వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలి వేణు

గోపాలపురం: ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా ఒక్క పింఛను కూడా పెంచక పోగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన కొంత మందికి పింఛన్లు తొలగించిన ప్రభుత్వ కూటమి ప్రభుత్వం అని వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాలివేణు అన్నారు. బుధవారం ఆయన సాక్షితో మాట్లాడారు. ఎన్నికల హామీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పింఛను అందజేస్తామని మోసం చేశారన్నారు. జూన్ 12న పాజ్ పింఛన్లు ఇస్తామని చెప్పినా కూటమి ప్రభుత్వం జూన్ 11వ తేదీన పాజ్ పింఛన్లకు ఆర్‌బీఐ బిల్లు చేయలేదని చెప్పి తప్పించుకుందన్నారు. కూటమి ప్రభుత్వంలో దాచుకో దోచుకో అన్న చందంగా ఉంది తప్ప ప్రజా సంక్షేమంపై దృష్టి సారిచడంలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా పింఛను దరఖాస్తు చేసుకున్న వెంటనే తమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారని, ప్రజా సంక్షేమమే ధ్యేయం సేవలందించారన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 50ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పింఛన్లు మంజూరు చేయాలని సాలి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలంటూ ధర్నా


గోపాలపురంలో ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు


చాగల్లులో ర్యాలీ చేస్తున్న కార్మిక సంఘాలు


పట్టణంలో గణేష్‌చౌక సెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

గోపాలపురం: కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ బుధవారం కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల సభ్యులు ధర్నా నిర్వహించారు. చెక్‌పోస్టు సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ ర్యాలీ చేపట్టారు. దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని వాటిని రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ 14 డిమండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కె.అజయ్‌బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ, ఉద్యోగ సంఘాలు కార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలో ఉండ్రాజవరం, మోర్త గ్రామాల్లో బుధవారం భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడీ, కొడిగుడ్లు ప్యాకింగ్ జట్టు కార్మికులు, ఆటో,రిక్షా కార్మికుల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.వి.సుబ్బారావు, జి.ఉప్పాలాచార్యులు, పినిశెట్టి ప్రసాద్, అమ్మిన ప్రకాష్, షేక్‌వలీ, చప్పిడి హనుమంతు, ఐసెట్టి విజయరాజు, మాచినేని మధు, మారిశెట్టి నాగేశ్వరరావు, నిమ్మన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం దేవరపల్లి, గౌరీపట్నం గ్రామాల్లో సీఐటీయూ, క్వారీ కార్మిక సంఘాలు, ప్రగతిశీల కార్మక సమాఖ్య, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనలు, రాస్తారోకో, మానవహారం నిర్వహించారు. గౌరీపట్నంలో ప్రధాన రహదారిపై బైటాయించి కార్మికులు రాస్తారోకో చేసి ఆందోళన నిర్వహించారు. దేవరపల్లిలో నిర్వహించిన సభలో పలువురు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్.భగత్, టీపీ లక్ష్మి, మల్లెపూడి వెంకటలక్ష్మి, పోలుమాటి పెంటయ్య, కె.స్వరూపరాణి, గుంటూరు వరలక్ష్మి, ఉండవల్లి కృష్ణారావు, కె. రత్నాజీ, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: సార్వత్రిక సమ్మెలో భాగంగా తాళ్లపూడి మండలంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్స్, మిడ్డే మీల్ వర్కర్స్, రైతు కూలి సంఘం, యానిమేటర్స్, జిల్లా నాయకులు వల్లిపల్లి నరసింహమూర్తి, తాపీ పని వారల సంఘం నాయకుడు ఉప్పే కేదారేశ్వరరావు, జట్టు కార్మికులు సంఘ అధ్యక్షుడు సూర్యనారాయణ, అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చాగల్లు: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో చాగల్లులో కార్మిక సంఘాలు బుధవారం సాధారణ సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించారు. చాగల్లు శివారు స్థానిక ఐఎంఎల్ డిపో నుంచి మెయిన్ రోడ్డు సెంటర్ మీదిగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. సీఐటీయూ నాయకుడు కేకే దుర్గారావు మాట్లాడారు. ఐఎంఎల్ డిపో హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు, యూటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెరవలి: కార్మికులు హక్కుల సాధన కోసం ఏర్పడిన చట్టాలు పునరుద్ధరణ చేయాలని అలాగే లేబర్ కోడ్స్ రద్దును ఉపసంహరించుకోవాలని చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేశారు. పెరవలిలో బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు తమవంతు సహకారం అందించడంతో పాటు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్మిక యూనియన్ నాయకుడు జువ్వల రాంబాబు మాట్లాడుతూ కార్మికులు ఐక్యమత్యంగా ఉద్యమించాలన్నారు. ప్రాజెక్టు కార్యదర్శి కృష్ణవేణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నిడదవోలు : సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు హాజరయ్యారు. పట్టణంలో ఎర్ర జెండాలు పట్టుకుని పట్టణంలో వివిధ సెంటర్లలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గణేష్‌చౌక్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. గణపతి సెంటర్లో జరిగిన సభకు సీఐటీయూ మండల అధ్యక్షుడు గంటి కృష్ణ అధ్యక్షత వహించారు. ఏపీ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం చైర్మన్ దయామణి, సీఐటీయూ నాయకులు జువ్వల రాంబాబు, సొసైటీ ఉద్యోగుల సంఘం నాయకులు డీఎస్‌వీ మూర్తి, జి.డానియల్, మిరియాల ధనరాజు, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు సూర్యాకాంతం, ఆశా కార్యకర్తల యూనియన్ నాయకురాలు హేమలత, చిన్నారి, రాధా మాట్లాడారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

తల్లీబిడ్డల సంక్షేమమే ముఖ్యం

పెరవలి: తల్లి, బిడ్డల సంరక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాల చేస్తున్నాయని అలాగే రోటరీ, లయన్స్ క్లబ్‌లు ముందుకు వచ్చి గర్భిణులకు, బాలింతలకు పండ్లు, పౌష్టిక పొడర్లను అందిస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ వైద్యులు ఆర్ఎస్ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. పెరవలి ఆరోగ్య కేంద్రంలో బోళ్ల బుల్లిరామయ్య జయంతిని పురస్కరించుకొని తణుకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కలగర వెంకట కృష్ణ అధ్యక్షతన దాత మల్లిన అరుణ సారథి ఆర్థిక సాయంతో 60 మంది గర్భిణులకు, 10 పిల్లలకు పండ్లు పౌష్టికాహారం పౌడర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు ఈ తేజశ్రీ, జి.సుదాకర్, పోతుల శ్రీనివాస్, పుట్టా రామచంద్రరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.